క్లుప్తంగా

పాము కాటుకు చిన్నారి మృతి

వన్సిక (ఫైల్)

నల్లజర్ల: పాము కాటుకు గురై ఓ చిన్నారి మృతి చెందింది. ఆ వివరాల ప్రకారం.. అనంతపల్లిలో చోడవరం రహదారి పక్కన నివాసం ఉంటున్న తీగల ప్రకాష్, ధనలక్ష్మి దంపతుల కుమార్తె వన్సిక (3) బుధవారం సాయంత్రం ఆరుబయట మూత్ర విసర్జనకు వచ్చింది. పక్కనే చెత్తలో ఉన్న తాచు పాము ఆమెను కాటేసింది. జరిగిన సంఘటన తల్లికి చెప్పి ఆ బాలిక కుప్పకూలిపోయింది. వెంటనే ఆ బాలికను చికిత్స నిమిత్తం నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్టు సమీప బంధువులు తెలిపారు. ఆ బాలిక తండ్రి ప్రకాష్ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లాడు. కుమార్తె మరణ వార్త విని స్వస్థలానికి తిరిగి వస్తున్నారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహిస్తారు.

గీత కార్మికుడి మృతి

వెంకటేశ్వరరావు (ఫైల్)

చాగల్లు: పాము కాటుకు గురై ఓ కల్లు గీత కార్మికుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. చాగల్లుకు చెందిన దొంగ వెంకటేశ్వరరావు (51) గీత కార్మికుడు. నెలటూరు గ్రామ పరిధిలోని రుద్రబోయిన బుల్లిరాజుకు చెందిన పొలంలో తాటిచెట్ల వద్దకు వెళ్లి కల్లు తీయడానికి వెళ్తుండగా విష సర్పం కాటేసింది. అతన్ని వెంటనే బంధువులు చికిత్స నిమిత్తం నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా, మార్గం మధ్యలోనే మృతి చెందారు. మృతుడి అతని భార్య దొంగ పద్మ ఫిర్యాదు మేరకు ఎస్సై కె.నరేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఆ'గాలి' ఈ లోడు

మోరంపూడి సాయినగర్‌లో రేషన్ బియ్యం అధిక లోడుతో వెళ్తున్న ఆటో ఒక్కసారిగా గాలిలోకి లేచిపోయింది. మలుపు తిరుగుతున్న సమయంలో బరువు నియంత్రణ తప్పి ఆటో ముందుభాగం ఇలా లేచింది. వెంటనే స్పందించిన స్థానికులు బియ్యం బస్తాలను కిందకు దించడంతో ఆటో యథాస్థితికి చేరింది. మోరంపూడి 105వ రేషన్‌షాపు నుంచి వృద్ధులకు రేషన్ బియ్యం పంపిణీ చేసేందుకు తీసుకు వెళ్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది.

– రాజమహేంద్రవరం రూరల్

వచ్చే వచ్చే.. నల్ల మబ్బుల్లారా

పగలంతా చుర్రుమనే ఎండతో భానుడు ఉక్కిరిబిక్కిరి చేయగా.. సాయం సంధ్యా సమయంలో ఇలా నల్ల ముబ్బులు పట్టి వాతావరణం ఒక్కసారిగా చల్లబడితే ఆ హాయే వేరు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గడిచిన రెండు, మూడు రోజులుగా కోనసీమ జిల్లాలో పలు ప్రాంతాల్లో చెదురుమదురు జల్లులు పడుతున్నాయి. గురువారం సాయంత్రం అంబాజీపేటలో నల్లమబ్బులు పట్టి చల్లని గాలులు ఆహ్లాదపరిచాయి.

– అమలాపురం

నిమ్మండి.. దిగులేనండి

- దారుణంగా పడిపోయిన దిగుబడి
- కళావిహీనంగా తోటలు
- ఎకరాకు 10 క్వింటాళ్లే చేతికి
- ధర బాగున్నా, ఫలితం శూన్యం

దేవరపల్లి: నిమ్మ పంట దిగుబడి పులుపెక్కింది.. ఈ ఏడాది దారుణంగా పడిపోయింది.. కాయలు లేక తోటలు కళావిహీనంగా మారి, రైతన్నలకు కష్టం తెచ్చింది.. ధర బాగున్నా, దిగుబడి లేకుండా పోయింది.. ఎకరాకు 2.5 టన్నులు రావాల్సి ఉండగా, టన్ను కాయలూ కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో పెట్టిన పెట్టుబడి, కౌలు సొమ్ము వచ్చేట్టు కనిపించడం లేదు. ధర బాగున్నా దిగుబడులు తగ్గడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. జిల్లాలోని మెట్ట ప్రాంతంలోని ఎర్రనేలల్లో నిమ్మకాయల తోటలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. కొవ్వూరు డివిజన్ దేవరపల్లి, గోపాలపురం, చాగల్లు, తాళ్లపూడి, పెరవలి, నిడదవోలు మండలాల్లో సుమారు 2,200 ఎకరాల్లో నిమ్మ తోటలు సాగవుతున్నాయి. దేవరపల్లి మండలం యాదవోలు, చిన్నాయగూడెం, కొత్తగూడెం గ్రామాల్లో ఎక్కువ విస్తీర్ణంలో ఉన్నాయి. ఈ మండలంలో సుమారు 800 ఎకరాలు ఉంది. నవంబర్, డిసెంబర్ నెలల్లో పూత రాగా, ఫిబ్రవరి నెల నుంచి దిగుబడి వస్తుంది. జనవరి, ఫిబ్రవరిలో వచ్చిన పూతతో ఏప్రిల్ నుంచి జూన్ వరకూ దిగుబడి ఉంటుంది. ఈ ఐదు నెలలు నిమ్మకాయలకు మార్కెట్లో డిమాండ్ ఉంటోంది. వేసవిలో పండిన కాయలకు గిరాకీ ఉండి గిట్టుబాటు ధర లభిస్తోంది. వర్షాకాలంలో పండిన కాయలకు డిమాండ్ ఉండదు. వర్షాకాలంలో పూత శీతాకాలంలో కాపు ఉంటోంది. అయితే నిమ్మకాయల వినియోగం తక్కువగా ఉండడంతో కొనుగోళ్లు అంతంత మాత్రంగా ఉంటాయి. కిలో రూ. 8 నుంచి రూ.10 పలుకుతాయి. అయినా కొనుగోలు చేసే నాధుడు కనిపించక రైతులు చెట్ల కిందే వదిలేస్తారు.

యాదవోలు మార్కెట్‌లో నిమ్మకాయల కొనుగోళ్లు

ప్రస్తుతం కిలో రూ.80

మార్కెట్లో నిమ్మకాయల ధర ఆశాజనకంగా ఉంది. మొన్నటి వరకూ కిలో కాయలు రూ. 8 నుంచి రూ.10 పలికగా, ప్రస్తుతం రూ.80 నుంచి రూ.90కు చేరింది. ఎండల తీవ్రత పెరగడంతో పాటు తోటలు కాపులు లేక దిగుబడులు తగ్గడంతో మార్కెట్లో ధర పెరిగింది. గత ఏడాది ఫిబ్రవరిలో కిలో రూ. 40 ఉంది. అయినప్పటికీ వేసవి పంట దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో గిట్టుబాటు అయ్యింది. కిలో కాయలు రూ. 35 నుంచి రూ.50 నిలకడగా కొనసాగడంతో పెట్టుబడి పోను రైతులు నాలుగు డబ్బులు మిగిలాయి. ఈ ఏడాది వేసవి సీజన్‌లో మార్కెట్లో ధర రూ.120 దాటవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు.

కౌలు రైతులకు తప్పని నష్టం

నిమ్మ సాగు చేస్తున్న రైతుల్లో ఎక్కువ మంది కౌలు దారులున్నారు. వీరి పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఒక్కొక్కరు 5 నుంచి 10 ఎకరాలను కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నారు. ఎకరం కౌలు రూ. 90 వేల నుంచి రూ. లక్ష వరకు ఉండగా, పెట్టుబడి మరో రూ. 25 వేలు అవుతుంది. నిమ్మతోటకు ఏడాది పొడవునా పెట్టుబడి పెట్టాల్సి ఉంది. ఎక్కువగా సేంద్రియ ఎరువులను వేయాలి. ప్రస్తుత పరిస్థితిలో దిగుబడులు లేక కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.

యాదవోలు మార్కెట్లో విక్రయాలు

యాదవోలు మార్కెట్లో రైతులు పంటను అమ్ముకుని సొమ్ము చేసుకుంటారు. ప్రస్తుతం మార్కెట్‌కు రోజుకు 20 నుంచి 25 టన్నుల కాయలు వస్తున్నాయి. కాపులు బాగుంటే రోజుకు 60 నుంచి 70 టన్నుల విక్రయాలు జరుగుతాయి. దేవరపల్లి మండల పరిసర గ్రామాల నుంచి పంటను రైతులు యాదవోలు మార్కెట్‌కు తీసుకువస్తారు. ఏలూరు తర్వాత పెద్ద మార్కెట్ యాదవోలు. ఇక్కడ మార్కెట్‌లో కొనుగోలు చేసిన కాయలను ఒడిశా, కోల్‌కతా, విశాఖ, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు.

కలుపు మందుల ఎఫెక్ట్

నిమ్మ తోటలకు విచ్చలవిడిగా కలుపు మందు పిచికారీ చేస్తున్నారు. దీని ప్రభావం మొక్కలపై పడి దెబ్బతింటున్నాయి. తోటలు నిగనిగలాడడంలేదని, ఎర్రబడి కొమ్మలు ఎండిపోతున్నట్టు రైతులు తెలిపారు. కలుపు మందులతో పాటు క్రిమిసంహారక మందుల వాడకం ఎక్కువగా ఉన్నట్టు చెబుతున్నారు. గతంలో కాయలు గుత్తులుగా ఉండేదని, చెట్టుకు 100 కిలోల కాయల దిగుబడి వచ్చేవని రైతులు తెలిపారు. ఎకరాకు ఏడాదికి 40 క్వింటాళ్లు దిగుబడి వచ్చేవని అన్నారు.

పెట్టుబడి కూడా రాదు

నిమ్మ ధర బాగుంది. అయితే దిగుబడి లేదు. వాతావరణ పరిస్థితులు అనుకూలించక తోటలు కాపులు కాయలేదు. ఎకరాకు 3 టన్నుల కాయలు దిగుబడి రావాల్సి ఉండగా, టన్ను కూడా లేవు. పెట్టుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. 100 కిలోల కాయలు కోయడానికి రూ. 2,200 ఖర్చు అవుతుంది. వేసవి పంటలపై ఆశలు పెట్టుకుంటాం. ఈ సారి ఆశాజనకంగా లేదు.

– గడా రాంబాబు, నిమ్మ రైతు, చిన్నాయగూడెం, దేవరపల్లి మండలం

వేసవి పంటపైనే ఆశలు

వేసవి పంటపై ఆశలు పెట్టుకున్నాం. ప్రస్తుతం దిగుబడులు గణనీయంగా తగ్గాయి. ప్రస్తుతం యాదవోలు మార్కెట్లో కిలో కాయలు రూ. 80 పలుకుతున్నాయి. డిసెంబర్, జనవరిలో కిలో ధర రూ. 8 ఉంది. ఈ నెలలో ధర పెరిగింది. ధర ఉన్నప్పటికీ దిగుబడులు లేవు. నిమ్మ రైతుల్లో ఎక్కువ మంది కౌలు దారులు ఉన్నారు. వారంతా ఇబ్బంది పడుతున్నారు.

– లకంసాని శ్రీనివాసరావు, నిమ్మరైతు, చిన్నాయగూడెం, దేవరపల్లి మండలం

క్షణికావేశానికి పసికందు బలి

- కూతురితో కాలువలోకి దూకిన తండ్రి
- మద్యం మత్తులో ఘాతుకం
- చిన్నారి మృతి, తండ్రిని రక్షించిన స్థానికులు
- భార్యాభర్తల మధ్య వివాదమే కారణం

కూతురి మృతదేహాన్ని పట్టుకుని విలపిస్తున్న తల్లి సాయి

జగ్గంపేట: ఆ చిన్నారి ఏం చేసిందో.. అమ్మా నాన్న అనడం కూడా రాని ఆ పసి ప్రాయాన్ని కన్న తండ్రే కడతేర్చాడు.. క్షణికావేశంలో కన్న బంధాన్నే మరిచాడు.. మద్యం మత్తులో తీసుకున్న నిర్ణయంతో ఓ చిన్నారి ప్రాణాలను హరించాడు. ఈ సంఘటన అందరి హృదయాలను కలిచివేసింది. జగ్గంపేటలో గురువారం జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. స్థానికులు, జగ్గంపేట ఎస్సై రఘునాథరావు కథనం ప్రకారం.. జగ్గంపేట టీచర్స్ కాలనీలో ఓడిబోయిన మణికంఠ (23), అతని భార్య ఓడిబోయిన సాయి (25) నివాసం ఉంటున్నారు. వీరిది కులాంతర వివాహం. అయితే సాయికి గతంలోనే వివాహం జరగడం ఆరేళ్ల కూతురు ఉండగా, భర్తతో విడిపోయింది. అనంతరం మణికంఠతో పరిచయం ఏర్పడి వివాహం చేసుకుంది. వీరికి ఆడపిల్ల ఉంది. ఆ పాపకు 11 నెలలు. అయితే భర్త తరచూ మద్యం తాగడం, సంపాదన గురించి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా తిరగడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సాయి రెండు రోజుల క్రితం స్థానిక గోకవరం రోడ్డులోని పుట్టింటికి వెళ్లిపోయింది. గురువారం సాయంత్రం మద్యం తాగి అత్తవారింటికి వెళ్లిన మణికంఠ భార్యతో ఘర్షణకు దిగాడు. దీంతో అత్తింటివారు చివాట్లు పెట్టి, నీ కూతురిని తీసుకుని వెళ్లి పోషించుకో అని అనడంతో మద్యం మత్తులో ఉన్న మణికంఠ 11 నెలల చిన్నారితో సహా అక్కడి నుంచి మోటారు సైకిల్‌పై వచ్చేశాడు. మత్తు దిగిన తరువాత తిరిగి వస్తాడని భావిస్తున్న భార్య, అత్తకు పిడుగులాంటి వార్త తెలిసింది.

11 నెలల చిన్నారి (ఫైల్)

మోటారు సైకిల్‌తో సహా కాలువలోకి..

11 నెలల తన కూతురుతో సహా ఆవేశంగా బయలుదేరిన మణికంఠ, నేరుగా జగ్గంపేట నుంచి గుర్రం పాలెం వెళ్లే రహదారిలో ఉన్న పోలవరం కాలువలోకి మోటారు సైకిల్‌తో సహా దూసుకుపోయాడు. అయితే పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ప్రమాదాన్ని గుర్తించి తక్షణం కాపాడే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే చిన్నారి ప్రాణాపాయ స్థితిలో ఉంది. మణికంఠను కాపాడి గట్టుపైకి తీసుకువచ్చారు. పోలవరం కాలువకు సమీపంలో ఉన్న వివేకానంద విద్యా సంస్థల అధినేత, రాష్ట్ర వైఎస్సార్ సీపీ నేత ఒమ్మి రఘురామ్‌కు సమాచారం తెలియడంతో తక్షణం ఆయన సంఘటన స్థలానికి చేరుకుని తన కారులో చిన్నారిని, మణికంఠను జగ్గంపేట సీహెచ్‌సీకి తీసుకువెళ్లారు. అయితే డాక్టర్లు పరీక్షించి చిన్నారి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

బోరున విలపించిన కుటుంబ సభ్యులు

ఆవేశంగా వెళుతుంటే కొద్ది సేపటికి తిరిగి వస్తాడని భావించానని, కానీ కూతురి ప్రాణాలు తీస్తాడని అనుకోలేదని తల్లి సాయి, ఆమె కుటుంబ సభ్యులు బోరున విలపించారు. స్థానికులు ఆగ్రహంతో మణికంఠకు దేహశుద్ధి చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘునాథరావు తెలిపారు.

అర్తమూరు మాజీ సర్పంచ్ భూలక్ష్మి మృతి

పడాల భూలక్ష్మి (ఫైల్)

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం అర్తమూరు గ్రామ మాజీ సర్పంచ్ పడాల భూలక్ష్మి (61) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధ పడుతూ మరణించారు. 2001-06 మధ్య ఆమె సర్పంచ్‌గా పనిచేసి గ్రామానికి విశేష సేవలందించారు. ఆమెకు భర్త పడాల సుబ్బారెడ్డి, కుమారుడు భాస్కరరెడ్డి, కుమార్తె సత్యశ్రీ ఉన్నారు. భర్త పడాల సుబ్బారెడ్డి ప్రాంతీయ కోళ్ల రైతుల సంఘం అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడుకు భూలక్ష్మి సోదరి. అర్తమూరులో భూలక్ష్మి పార్థివదేహాన్ని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, పలువురు రాజకీయ, వ్యాపార, నియోజకవర్గ ప్రముఖులు సందర్శించారు. పడాల సుబ్బారెడ్డిని పరామర్శించారు.

కంటైనర్, కారు ఢీ

ప్రమాద ప్రాంతంలో కంటైనర్, కారు

శంఖవరం: కత్తిపూడి జాతీయ రహదారిపై కంటైనర్, కారు ఢీకొన్నాయి. అన్నవరం పోలీసుల కథనం ప్రకారం.. సీతంపేట సమీపంలో కంటైనర్, కారు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. అయితే ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అనంతరం ప్రత్తిపాడు సీఐ సూర్య అప్పారావు, అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు ఆ వాహనాలను తనిఖీ చేశారు.

బాలికపై అత్యాచారయత్నం

రాజానగరం: తండ్రి వయసులో ఉన్న ఓ వ్యక్తి కామంతో అభం శుభం తెలియని బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడి, కటకటాల పాలయ్యాడు. రాజానగరం మండలం కలవచర్ల గ్రామంలో ఈ దారుణం జరిగింది. స్థానిక ఎస్సై మురళీకృష్ణ గురువారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. కలవచర్లలోని ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న బాలిక ఆరోగ్యం బాగోలేదని బుధవారం స్కూల్‌కు వెళ్లలేదు. ఆమెను ఇంట్లో ఒంటరిగా వదిలి, తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లారు. అదే అదునుగా భావించి, పొరుగింట్లో ఉంటున్న 42 ఏళ్ల కొల్లి విష్ణు ఆ ఇంట్లోకి ప్రవేశించాడు. తలుపులు వేసి, ఆ బాలికపై అఘాయిత్యం చేయడానికి ప్రయత్నించాడు. దీంతో, బాలిక భయంతో గట్టిగా కేకలు వేసింది. అదే సమయంలో కూలి పనులు ముగించుకుని వచ్చిన ఆ బాలిక తల్లితో పాటు, ఇరుగుపొరుగు రావడంతో నిందితుడు పరారయ్యాడు. విష్ణు ఇద్దరు పిల్లల తండ్రి కూడా. అతడిని అరెస్టు చేసి, పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, గురువారం రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

మాస్ కాపీయింగ్ ఆరోపణపై నేడు విచారణ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): కాకినాడ జీజీహెచ్‌లో ఈ నెల 5 నుంచి 13 వరకూ నిర్వహించిన జీఎన్ఎం పరీక్షల్లో లంచాలు, మాస్ కాపీయింగ్ జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం విచారణ జరగనుంది. దీనిపై 'సాక్షి' దినపత్రికలో ఈ నెల 12న 'నాడి కాదు.. నోటు పడితే నర్సింగ్' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ప్రభుత్వం కదిలింది. ఇందులో కీలకంగా వ్యవహరించిన ఇద్దరు ఓఎస్‌డీలు సహా మరికొంత మందిని విచారించేందుకు కమిటీని నియమించింది. కాకినాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి, ఆర్ఎంసీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మునిరత్నమ్మ, అడ్మిన్‌స్ట్రేటర్ శ్రీధర్‌లతో కూడిన త్రిసభ్య కమిటీని ఇందుకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో విచారణ చేపట్టనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు విచారణ ప్రారంభం కానుంది. రూ.లక్షల మొత్తం చేతులు మారాయన్న ఆరోపణలు, ఓఎస్‌డీలు పరీక్షల వేళ ప్రైవేటు నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపాళ్లతో రహస్య సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన విద్యార్థులతో తలుపులు మూసి మరీ కాపీయింగ్ నిర్వహించారని సహ విద్యార్థులే ఆరోపించడం, కీలక అధికారికి ఇప్పటికే స్థానచలనం కల్పించిన నేపథ్యంలో తాజా విచారణ అత్యంత కీలకం కానుంది.

సాక్షి ఇంపాక్ట్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (సౌత్ జోనల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, అగ్రి ఏరియా కార్యాలయం, డి.నం. 5/25/92 (3/7), బ్రాడీపేట్, సాయి బాబా టెంపుల్ దగ్గర, గుంటూరు-522002

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాప్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సాన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబయి - 400708. నమోదిత కార్యాలయం: "త్రిశూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా గార్డెన్, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్ - 380006.

స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) & 9(1)కి నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ- వేలం అమ్మకం ప్రకటన.

లోన్ నం.2576 మరియు 7035లో మెసర్స్ శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్, శ్రీ బి.ఎన్.ఎన్.వి. రమణ మూర్తి మరియు శ్రీమతి బి.రాజరాజేశ్వరి గాయత్రి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి 08.01.2018 నాటికి మొత్తం రూ. 27,64,901/- (ఇరవై ఏడు లక్షల అరవై నాలుగు వేల తొమ్మిది వందల ఒక రూపాయల మాత్రమే) (ఈ మొత్తంలో 08.01.2018 వరకు లెక్కించిన వడ్డీ ఉన్నది)తో పాటు భవిష్యత్ వడ్డీ మరియు వ్యయాలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్నటువంటి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఏది ఉంటే అది" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 17.03.2026న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అవసరమైన వివరాల కొరకు జతపరిచిన వేలం షెడ్యూలును చూడగలరు.

తెలిసిన తాకట్టు రుణభారాలు (ఏవేని)	లేవు
రిజర్వు ధర (రూ.లో)	రూ. 25,77,960/- (ఇరవై ఐదు లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే)
బయానా (రూ.లో)	రూ.2,57,796/- (రెండు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల తొంబై ఆరు రూపాయలు మాత్రమే) యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున ఆంధ్రప్రదేశ్ వద్ద చెల్లించబడేలా తీసిన DD/PO ద్వారా మాత్రమే.
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)
బయానాతో పాటు బిడ్డు/టెండరు దాఖలుకు చివరి తేది, సమయం మరియు ప్రదేశం	16.03.2026న సా.05:00 గం. వరకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, అగ్రి ఏరియా కార్యాలయం, డి.నం. 5/25/92 (3/7), బ్రాడీపేట్, సాయి బాబా టెంపుల్ దగ్గర, గుంటూరు-522002. శ్రీ పి. మద్దిలేటి రెడ్డి గారికి అడ్రస్ చేయవలెను.
బహిరంగ ఇ-వేలం తేది, సమయం మరియు ప్రదేశం	17.03.2026న ఉ.11.00 గం. మరియు మ.12.00 గం. మధ్య. ప్రతీసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com లో, ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొ॥వి కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్లు పైన తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లో లభ్యమగును.

పైన రిఫర్‌చేసిన షెడ్యూల్: స్థిరాస్తులు

(తనఖాపెట్టిన ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి-సేల్ డీడ్ నం. 2632/2011 ప్రకారం) శ్రీ బి. రాజరాజేశ్వరి గాయత్రి పేరున కలిగి ఉండే తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు గ్రామం మరియు మండలం, కంద్రీగుడెం, 10వ బ్లాక్, డోర్ నం. 10-133 దగ్గర, తూర్పువైపు రోడ్డుకు తూర్పువైపున 651 చ.గజాల విస్తీర్ణంగల ఖాళీ స్థలం యావత్తు సరిహద్దులు: **తూర్పు:** నరసింహదేవర రాజ శాస్త్రికి చెంది ఉండే ఇళ్ల కేటాయింపు కోసం ప్రభుత్వంచే తీసుకోబడిన సైట్, **దక్షిణం:** బోడె, **పశ్చిమం:** ఉమ్మడి దారి, **ఉత్తరం:** పి.నుబ్బలక్ష్మికి చెందిన మిగిలిన సైట్.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.axisbank.com/auction-retailలో మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s C1 India Private Limited వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.comలో ఏర్పాటుచేసిన లింక్‌ను చూడండి.

బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s C1 India Private Limited వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

ఏదేని ఇతర సహాయం కోసం కాగోరు బిడ్డర్లు శ్రీ పి.మద్దిలేటి రెడ్డి, మొబైల్ నం.: 9491923422 & శ్రీ కార్తీక్, మొబైల్ నం. 9080589635 బ్యాంక్ అధీకృత అధికారి వారిని కార్యాలయ వేళలలో ఉ.9:30 గం. నుండి సా.4:00 గం. మధ్య సంప్రదించగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) మరియు 9 (1) క్రింద రుణగ్రహీతలకు ఈ నోటీసు 15 రోజుల నోటీసుగా పరిగణించబడును.

తేది: 27.02.2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: తూర్పుగోదావరి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 9666909050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : శ్రీమతి పోసిని రాజ రాజేశ్వరి, భర్త: శ్రీ పోసిని నాగరాజు, డి.నెం.5-36, పోసినవారి వీధి, చేబ్రోలు గ్రామం, పశ్చిమగోదావరి జిల్లా - 534406. వేరొక చిరునామా: శ్రీమతి పోసిని రాజ రాజేశ్వరి, ప్రొప్రయిటర్ : రాజ రాజేశ్వరి హోమ్ వికిల్స్ & ఫుడ్స్, డి.నెం.85-1-42, ఆల్ బ్యాంక్ కాలనీ, శ్రీ వెంకట సాయి రెసిడెన్సీ, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533103. వేరొక చిరునామా: శ్రీమతి పోసిని రాజ రాజేశ్వరి, భర్త: శ్రీ పోసిని నాగరాజు, డి.నెం.89-21-22/44, ఫ్లాట్ నెం.303, బి - బ్లాక్, హరివిల్లు అపార్ట్‌మెంట